# ఫూర్ ఫెలో...

రచన:
శ్రీ బి. వి. డి. ప్రసాదరావు

అందరూ ఆతృత పడుతున్నారు....

సురేఖ అయితే, ఒకటే ఏడుపు—'తన భర్త శివ శంకర్‌కు, జీపు ప్రమాదంతో, కళ్ళకు బలమైన దెబ్బలు తగిలాయ'ని తెల్సినప్పటినించి . .

సురేఖను ఓదార్చడానికి ఎంతగానో ప్రయత్నిస్తున్నారు, ఆమె అత్త మామలు, బంధువులు....

డాక్టర్ కలగజేసుకొని, "ఏమిటి! అంతా చెప్పినా విన రేమిటి!.... చూడమ్మా! నీ భర్త ప్రాణానికేం ప్రమాదం లేదు. నీవు ఇలా ఏడుస్తూ వుంటే మంచిదికాదు. నీకు, నీ కడుపులోని బిడ్డకు అది ప్రమాదాన్ని తెచ్చిపెట్టగలదు. ఆఁ." అని గట్టిగా చెప్పినంతవరకు ఏడుపు మానలేదు, సురేఖ.

సురేఖకు నెలలు నిండి, 'పురుడుకు రేపో, మాపో' అన్నట్టు వుంది....అందుకే తన వారంతా ఎంతో ఆందో ళన చెందుతున్నారు, తనకే ప్రమాదం ముంచుకు వస్తుందో నని!....వాళ్ళ ప్రయత్నాలన్నీ విఫలం కావడంతో, డాక్ట ర్‌తో తమ భయాందోళనలను వ్యక్తపరిచారు. దాంతో ఆ డాక్టర్ కలగచేసుకున్నారు....అప్పటి కా సమస్య గట్టె క్కింది....

ఒక వంక కోడలు పరిస్థితి, మరోవంక కొడుకు స్థితి, ఆ తల్లిదండ్రులను సతమతపరుస్తున్నాయి ...అయినా బయ టకు తమ బాధను అగుపరిచే సాహసం చేయలేకపోతు న్నారు వారు....కారణం, వాళ్ళే బేంబేలు పడిపోతే, మిగి లినవారంతా చిన్నవారు....వాళ్ళను ఓదార్చడం ఎంతో కష్ట మని వారు భావించడమే....

'శస్త్రచికిత్స' గది ముందు, వరండాలో, బెంచీల మీద కూచున్నారు వారు, తమ వాళ్ళతో కల్సి.

అందరిలోనూ ఆతృత చిక్కగా వుంది....

శివశంకర్ కళ్ళకు శస్త్రచికిత్స చేస్తున్నారు డాక్టర్లు....

'ఫలితం ఎలా వుంటుందో?'—శివశంకర్‌కు సంబం ధించిన వాళ్ళందర్నీ టెన్షన్‌లోకి లాక్కుపోతోంది ప్రశ్న!

శివశంకర్, ఓ ప్రభుత్వ కార్యాలయం అధికారి జీపుకు డ్రయివర్‌గా వుద్యోగం చేస్తున్నాడు, గత మూడేళ్ళనించి.

గత సంవత్సరమే, తన అక్కకూతురు, సురేఖతో పెళ్ళయింది, శివశంకర్‌కు....

తన తల్లిదండ్రుల తర్వాత స్థానం, సురేఖకే ఇచ్చాడు శివశంకర్, తన మనసులో!

నిజానికి, సురేఖ పట్ల శివశంకర్‌కు వున్న ప్రేమాభి మానాలకు, అతనివారంతా మురిసిపోయేవారేతప్ప, అసూయ పడేవారు కాదు....మొహాలను చాటుచేసేవారు కాదు....

అతిశయోక్తి కాదు కానీ, ఎంతో 'ఇది'గా కాలాన్ని వెళ్ళకొడుతూన్న ఆ వుమ్మడి కుటుంబంలో పిడుగులాపడి, వణికించి వేస్తోంది—శివశంకర్ జీపు ప్రమాదం!

శివశంకర్, వుదయం డ్యూటీకు వెళ్ళి అరగంటకాలేదు, ఇంటికి కబురు వచ్చింది, జీపుప్రమాదంకు గురైయ్యాడని!

అప్పటికే హాస్పిటల్‌లో జాయిన్‌చేయబడి వున్నాడని తెలియడంతో, అతనికి సంబంధించిన వాళ్ళంతా చిందర వందరగా ఆ హాస్పిటల్ వేపు పరుగులుతీశారు....

శివశంకర్ ఆఫీసర్, హాస్పిటల్‌కు, హడావిడిగా వచ్చి నప్పటికీ, అతనిదంతా నటనే(!)....కానీ, అలా అను మానం రాకుండా చాలా శ్రద్ధ వహించాడు....'లేస్తూ ఎవరి మొహం చూశానో కానీ, ప్రమాదసమయంలో, ఆ జీపులో లేను... థాంక్ , గాడ్....' అనుకున్నాడు మనసులో, ఎన్నెన్నోసార్లు!....కొన్ని నిముషాల తర్వాత వచ్చినట్టే తిరిగి వెళ్ళిపోయాడు, శివశంకర్ కోసం వచ్చినవాళ్ళందర్నీ ఎగాదిగా చూసేసి, నోటితోనే సానుభూతిని వ్యక్తపర్చేసి!

వాళ్ళంతా ఇటువంటివేమీ పట్టించుకోవడం లేదు... తలో దేవుణ్ని మొక్కుకుంటున్నారు, గుండెలను పిండేసే దేమీ జరగనీయకుంటా చూడమంటూ....

అంతలోనే సురేఖ బాధతో మూలగడం మొదలు పెట్టింది....

పెద్దలు గ్రహించగలిగారు, ఆమెకు పురిటి నొప్పులు మొదలైయ్యాయని!

వెంటనే కొందరు, ఆమెను ఆ హాస్పిటల్ లేడీడాక్టర్ వద్దకు తీసుకువెళ్ళారు, హడావిడిగా.

అప్పుడే 'శస్త్రచికిత్స' గదిలోనించి ఒక డాక్టర్ బయ టకు వచ్చాడు. చెప్పాడు: "చూపు పోతోంది....", శివశంకర్ తండ్రి అడగ్గా.

క్షణకాల మాగి, అడిగాడు శివశంకర్ తండ్రి: "ప్రాణంకు ఏ ముప్పు రాదుకదా?...."

"బాగా రక్తం పోయింది. అంత రక్తం కావాలి. మా వద్ద వున్నంతమేరకు రక్తాన్ని ఎక్కిస్తున్నాం...." అంటూనే తన గదివేపు నడిచాడా డాక్టర్.

అంతలోనే, ఆ 'శస్త్రచికిత్స' గదిలో నించి మిగతా డాక్టర్లు అంతా వచ్చేశారు.

వాళ్ళలో ఎవరో ఒకర్ని అడిగినట్టుకాకుంటా, కామన్‌గా అడిగాడు, శివశంకర్ తండ్రి : "వెళ్ళి, చూడొచ్చాండీ?"

"థియేటర్‌లోనించి వార్డులోకి అతన్ని మారుస్తారు, సిస్టర్స్. ఆపైన వెళ్ళి చూడవచ్చు" చెప్పాడు ఓడాక్టర్ ।

డాక్టర్ల జవాబుల తీరు, వాళ్ళని లాలించడం లేదు సరి కదా, మరి కాస్తా ఆందోళనను వాళ్ళకు ప్రసాదించింది ।

అప్పుడే శివశంకర్ తల్లి వచ్చి, చెప్పింది, తనభర్తతో- "మనవడట...."

కొన్ని నిముషాలపాటు, వాళ్ళందరితోనూ ఆనందం దోబూచులాడింది ।....తలో విధంగా దాన్ని పట్టుకుంటూ తమ తమ భావాలను వ్యక్తపరుస్తున్నారు....

అప్పుడే, శివశంకర్‌కు తెలివి వచ్చింది....

తన పరిస్థితిని గ్రహించగలిగాడు....ఎడమచెయ్యి తన స్వాధీనంలో వుందని గ్రహించి, దాన్ని పైకెత్తి, తన శరీరంపై వున్న కట్లును తుడుముకుంటున్నాడు....

అక్కడే వున్న సిస్టర్ చెప్పింది : "వద్దు వద్దు.... వాట్ని బలంగా నొక్కకూడదు."

"ఎవరు?"

"సిస్టర్‌ని".

ఆగి, అడిగాడు శివశంకర్ : "సిస్టర్ । కళ్ళకూ కట్లున్నాయి....చూపు పోలేదు కదూ?"

వెంటనే సిస్టర్ మాట్లాడలేదు. కానీ, తను మౌనంగా వుండిపోతే, పేషంటు ఆలోచనలతో మానసిక బాధకులోనవుతాడని గ్రహించి, చెప్పింది : "మీరు వర్రీకాకూడదు. మానవశరీరంలో అన్నిటికంటే ముఖ్యమైనది ప్రాణం.... అది వుంటే చాలు....దానిముందు ఏదీ నిలవలేదు....ఆఁ".

శివశంకర్ ఏదో అడగబోతుండగా, సిస్టర్ అడ్డుపడింది; "ప్లీజ్. అధికంగా మాట్లాడకండి....నీర్సం ఎక్కువ అవుతోంది...." అంటూ.

"ప్లీజ్. ఇదొకటే ప్రశ్న."

"అడగండి."

"మా వాళ్ళు...."

"వచ్చారు...." నమ్మకంతో చెప్పేసింది సిస్టర్.

"రారని కాదు....వాళ్ళు నా పరిస్థితికి...."

"నిజానికి మీరు దక్కేరని సంతోషిస్తున్నారు వాళ్ళు, ఎంతగానో." పేషంటు అధైర్యపడకూడదని, అలా చెప్పుతూ...."మీరు, వాళ్ళకు సంబంధించిన వారైకూడా, మీ కా ధైర్యం లేదు....చిత్రం మరి ।....అంది సిస్టర్.

"ప్చ్. నేను పిరికివాడ్ని, సిస్టర్...."

"నో. అలా ఎందు కనుకోవాలి...."

"పోనీ, సెంటిమెంటల్ ఫూల్‌ని...."

"హోఁ. ప్లీజ్, రెస్టు తీసుకోండి....నేను పోతున్నాను...." అంటూనే కాస్తా దూరంగా పోయి, ఓ స్టూల్ మీద కూచుండిపోయింది సిస్టర్, శివశకంర్‌ని గమనిస్తూనే.

Bajaj
DR
EGYPTIAN
BAJAJ KNITTERS.S.INDIA.

మా ప్రత్యేక తయారింపులు!!

* డి. ఆర్. ఫైన్ * మాస్టర్
* బజాజ్ ఫైన్ * ఐలెట్
* కూల్ టెక్స్ * కాపిటల్
* సంగమ్ ఇంటర్‌లాక్ * ఓవిన్
* టిప్‌టాప్ * కింగ్ కాంగ్
* కైరాజ్ * రాకెట్

ఇవికాక ॥ జెట్టీలు ॥ లండన్ ॥ సిమిత ॥ బాబి అన్నిరకాల కలర్ షర్టులు మరియు ఫాన్సీరకాలు అన్ని ప్రముఖ బట్టల షాపులోనూ దొరుకును.

BAJAJ KNITTERS - Lakshminagar - Tirupur - 638 602.

శివశంకర్ ఏదోలా నవ్వుకున్నాడు! పిమ్మట ఆలోచనల ముసుగులో వదిగిపోయాడు....

'సిస్టర్, కచ్చితంగా చెప్పడం లేదంటే, తన చూపు, 'పోయింద'న్నది నిజం!....ప్చ్. గుడ్డివాడ్ని! ఇకపై ఏదీ చూడలేను....'

'సురేఖ నన్ను చూస్తూ ధైర్యంతో ఇక తిరగగలదా?.. అమ్మా, నాన్నా....'

'హుఁ. సిస్టర్, నిజంగా నా వాళ్ళంతా ధైర్యంగా వున్నారా?!....నా పిచ్చి కానీ, నా వాళ్ళ శక్తి నాకు తెలియదూ!....'

'సురేఖ ఎంత ఏడుస్తోందో?.... అన్నట్టు, సురేఖ.... సురేఖ!....'

ఆలోచనల ముసుగులో నించి చూస్తూ పిలిచాడు శివశంకర్: "సిస్టర్!"

సిస్టర్ పలకలేదు. 'పలికితే, ఏదో మాట్లాడతాడు.... అతనికి సమాధానపర్చడం కష్టం....' అన్న ఆలోచన ఆమెను మాట్లాడనివ్వడంలేదు....

మరోసారి పిలిచాడు శివశంకర్... లాభంలేకపోవడంతో, మరోసారి గట్టిగా పిలిచాడు.

మరి తప్పక, పలికింది సిస్టర్!

"సురేఖ....అదే, నా భార్య డెలివరీ టైం... మాకు ఏ బిడ్డ? .. " గజిబిజిగా అడిగాడు శివశంకర్, చిక్కని ఆతృత అతన్ని వుక్కిరి బిక్కిరి చేసేస్తూండగా.

ఏం చెప్పాలో తెలియక, బయటకు వచ్చింది సిస్టర్....

ఆమె రాకను గమనించి, అక్కడే బెంచీమీదకూచున్న శివశంకర్ తండ్రి, చటుక్కున అడిగాడు: "సిస్టర్, వెళ్ళి, చూడొచ్చా?"

'ఎవర్ని?!'

"మా అబ్బాయి, శివశంకర్‌ని."

వుహుఁ. ఇంకా రక్తం ఎక్కిస్తున్నాం. తర్వాత డాక్టర్‌గారు చూడాలి—తర్వాత...." ఆగిపోయి, వెంటనే అంది: "అతనికి తెలివి వచ్చింది. 'సురేఖకు డెలివరీ వచ్చిందా? ఏ బిడ్డా?' అనడుగుతున్నారు...."

శివశంకర్ తండ్రి చెప్పగా, సిస్టర్, తలుపునుమూసేస్తూ, 'శస్త్రచికిత్స' గదిలోకి వెళ్ళిపోయింది.

చెప్పింది: "అభినందనలు....మీకు బాబు...."

"థాంక్యూ థాంక్యూ...." అంటూనే మళ్ళీ ఆలోచనల ముసుగులోకి దూరిపోయాడు శివశంకర్.



* * *

"అపనిందలు - ఆడవాళ్ళకేనా?"

చిత్రంలో

అరుణ

* * *

'తనకు 'బాబు'....తను 'తండ్రి'....ఓః .... ఎలాంటి తృప్తి....ఎంతటి తీయని ఆనందం....బాబు ఎలా వుంటాడో?... నా పోలిక....వద్దు, వద్దు....ఈ గుడ్డివాడి పోలికవద్దు....వాడు అందంగా వుంటాడు....సురేఖలా ముచ్చటగా వుంటాడు....నిజమే, నాది రెండునిముషాల శ్రమ....కానీ, సురేఖది, తొమ్మిదినెలల....ప్చ్, భగవంతుడా! ఏ పాపం చేశానని నాకీ శిక్ష? .... 'నాన్నా' అంటే, పలకడమే తప్ప, చూడగలనా?.... తృప్తిగా లాక్కోగలనా?....లేక, వద్దు, వద్దు....ఆలోచనలే ఇంత భయాన్ని పడ్తిస్తోన్నాయి....మరి, వాస్తవం?....ఆలోచన ముసుగులో నించి బయటపడ్డాడు, విసురుగా—వుక్కిరి బిక్కిరి ఐపోయిన మనసుతో, హడావిడిగా ఓ నిర్ణయానికి వచ్చేశాడు....వెంటనే దాన్ని అమలుపర్చే ప్రయత్నంలోకి ప్రవేశించబోతూండగా, ఏదో అలజడి, దూరాన్న జరుగుతుండడం....ఓ చంటిబిడ్డ ఏడుస్తుండడం గమనించగలిగాడు శివశంకర్....వెంటనే అడిగాడు: "సిస్టర్ ఏమిటదీ?"

"రక్తం ఎక్కడం పూర్తికావస్తోంది....బాటిల్ని రిమూవ్ చేయ...."

"కాదు, కాదు....బయట ఆ గోల ఏమిటని...."

"ఇది హాస్పిటల్....ఎన్నెన్నో కేసులు ..."

అప్పుడే తలుపు తెరుచుకున్న చప్పుడుకావడంతో చెప్పడం ఆపేసింది సిస్టర్.

శివశంకర్ కూడా ఆ చప్పుడును విని, 'వస్తూంది ఎవరో' అన్న ప్రశ్నతో, చెవులను అటు వొంచాడు.

"తెలివి వచ్చింది....బాటల్కూడా పూర్తి అయింది.." అని సిస్టర్ గొంతుగా గుర్తించగలిగాడు శివశంకర్....

ఆ వచ్చింది ఎవరో తెలీక, తనవారేమో నన్నభ్రమతో, వాళ్ళ సంభాషణ తీరును పరిశీలించాలన్న తపనతో మౌనం వహించేశాడు....కానీ, ఆ వచ్చింది, ఓ డాక్టర్!

రెండు, మూడుసార్లు డాక్టర్ కుదిపినా, శివశంకర్ పలకలేదు... పిమ్మట,

"నిద్ర పట్టినట్టుంది ...రెస్టు తీసుకోని ...ప్చ్. పూర్ ఫెలో....చూపును పోగొట్టుకున్నాడు... భార్యనూ పోగొట్టుకున్నాడు....ఒకేసారి...." తనతో తానే మాట్లాడుకుంటూ వెళ్ళిపోయాడా డాక్టర్. అయినా అతని మాటలు వినీ వినగానే, శివశంకర్ 'షాక్'కు గురైయ్యాడు!—

—షాక్లో నించి తేరుకుంటూండగా, మళ్ళీ దూరాన్న ఏదో అలజడితాలూక ధ్వనులు, అస్పష్టంగా వినిపిస్తున్నాయి శివశంకర్కు....

'ఆ చంటిబిడ్డ ఏడుపు, తన కొడుకుది కాదుకదా?'.... వెంటనే ప్రశ్నించుకున్నాడు....జవాబు 'శూన్యం'!.... దాంతో, అతని మనసులో ఓ మూలనించి 'భీతి' పొడుచుకు వచ్చింది. అది—'బాబుకు, 'తల్లి' లేదన్నది కచ్చితమైన నిజం....నేనూ లేకపోతే?....'అన్న ఆలోచనలోకి అతన్ని విసిరివేసింది—

'నిజమే, నేను....నేను బ్రతికే వుండాలి....వూపిరి బిగపట్టి చావాలనుకున్నాను.... 'అదే జరిగిపోయివుంటే..' గాడ్! నన్ను రక్షించు...బ్రతికించు....' అని అనుకుంటూనే, పిలిచాడు, శివశంకర్, కాస్త గట్టిగానే— "సిస్టర్...."

సిస్టర్ వులిక్కిపడింది. ఆతృతతో అతనికి దగ్గరగా చేరింది...."చెప్పండి" అంటూ.

"సిస్టర్....నేను....నేనూ గొప్ప ధైర్యవంతుడ్నే.... ఆః....ఆః...." అని అంటూన్న శివశంకర్ వంక అస్తవ్యస్తంగా చూస్తూ వుండిపోయింది సిస్టర్ ....

నిజమే, 'కన్యమనసు' కేం తెలుస్తోంది, 'కన్నమనసు' విలువ?—

MEXICO
KNITTING MILLS
TRADE MARK

ఎల్లప్పుడూ - మాచే తయారుచేయబడిన

♦ పావ్లిన్ ♦ విజయ్ ♦ సిల్వర్
♦ అనిన్ ♦ బాబి ♦ రోలెక్స్

బనియన్లనే వాడండి. అవి బనియన్లకెల్లా అత్యుత్తమమైనది.

Phone: 22016
MEXICO KNITTING MILLS
43-A, Cauvery St—TIRUPUR - 638602